నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
శుక్రవారం
09,మే,2025

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు**

**బూర్గంపాడు మే 8 నవభూమి:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మే 20న జయప్రదం చేయాలని బూర్గంపాడు మండలం చెరువు సింగారం ప్రాంతంలో ఉపాధి పని చేస్తున్న ఉపాధి కార్మికుల్ని సందర్శించడం జరిగింది. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు వారితో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపైన భారాలు మోపుతూ ప్రజలకున్న హక్కులని ప్రైవేటు వ్యక్తులకి అప్ప జెప్పడం, ప్రభుత్వం ఆస్తులని కొందరికి అప్పనంగా ఇవ్వటం, సామాన్య ప్రజలపైన నిత్యవసర సరుకులు కొనలేని పరిస్థితి, ఉపాధి కార్మికులకు కొలతలు లేకుండా డబ్బులు ఇవ్వాలని 600 రూపాయలు రోజు కూలి ఇవ్వాలని రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని చట్టాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉపాధి కార్మికుల పైన ఉందని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని దుర్వినియోగం చేయాలని, నిధులు బడ్జెట్లో కేటాయించలేదని పని భారాన్ని పెంచటం మూడు ఫోటోలు పేరుతో ఉపాధి కార్మికుల్ని ఇబ్బంది పెట్టడం, అనేక విషయాలు పైన సార్వత్రిక సమ్మె మే 20న జరిగే సమ్మెకు ఉపాధి కార్మికులు కూడా పాల్గొని జయప్రదం చేయాలని నినాదాలు ఇస్తూ ఉపాధి హక్కుని కార్మిక చట్టాలనే కాపాడుకుందామని నాలుగు లేబర్ కోడ్ల



రద్దు చేయాలని కార్మిక చట్టాలని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కుర్స సత్యనారాయణ, కనితి శంకర్, భీమయ్య, జోగారావు, ఇర్ప సీతమ్మ, మహేశ్వరి, మేకల నారాయణ, కుర్సు గణేష్,కనితి కృష్ణమూర్తి, కారం అర్జున్ రావు, కారం సీతమ్మ, మిరియాల చిట్టిమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి**



**పాలకుర్తి నవభూమి మే 08 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలం మంచుప్పల గ్రామంలో గంగమ్మ తల్లి జాతరలోపాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి కురుమ యాదవ సంఘం సభ్యుల ఆహ్వానంపై బుధవారం జాతర వేడుకలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి జాతరలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేవని,ప్రత్యేకించి కురుమ యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో గంగ తల్లి జాతర నిర్వహించడం అభినందనీయమని,స్థానిక ప్రజలతో జరిపిన సంభాషణలో వారు గ్రామాభివృద్ధి,యువత భవిష్యత్,మహిళల సంక్షేమం తదితర అంశాలపై చర్చించి సమస్యలు,వినతులు స్వీకరించినారు.సంబంధిత సమస్యలను ఎమ్మెల్యే ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని,కులాల ఆధారంగా వివిధ వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని,కులాల పరంగా సామాజిక, ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని,జాతర అనంతరం కురుమ యాదవ మహిళలతోపాటు పెద్దలతో ఆత్మీయంగా మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్,భాస్కర్,రమేష్,వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మోలుగురి యాకయ్య, మేడారపు సుధాకర్,పార్టీ సీనియర్ నాయకులు,పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోత్తి కోయలకు వాటర్ క్యాన్లతో మంచి నీరు అందించిన కార్యదర్శి



**మంగపేట, మే 08(నవభూమి):**మండువేసవిలో మంగపేట గ్రామపంచాయతీ పరిధిలో శాంతినగర్ గోత్తి కోయలకు మంగపేట పంచాయతీ కార్యదర్శి బోట సురేష్ గురువారం గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వాటర్ క్యాన్లతో మంచి నీరు అందించి దాహం తీర్చారు.మంగపేట గ్రామపంచాయతీ కార్యదర్శి బోట సురేష్ చేసిన సేవకు ప్రజలు కొనియాడారు. కార్యదర్శిగా వచ్చిన కొద్ది కాలంలోనే అందరితో కలిసిమెలిసి ఉంటూ గ్రామ ప్రజలతో కలుపుకొని ఉంటూ అందరితో శభాష్ ఆ నిపించుకుంటున్నారు.

# మల్లూరు హేమాచలుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**మంగపేట, మే 08(నవభూమి ):**ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు శాస్త్రపరంగా గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు మొదటి రోజు విష్వక్సేన పూజ, పుణ్య హవాచనం, రక్షాబంధనం వేదమంత్రాలతో నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. నేటి నుండి 17వ తేదీ వరకు ఉత్సవాలు జరగనుండగా బ్రహ్మోత్సవాల్లో లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం, మరమా సత్యనారాయణ స్వామి వ్రతం, తదితర కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం సీతారామాచంద్రస్వామి దేవస్థానం అర్చకులు,మూరళీకృష్ణమాచార్యుల బృందం పాల్గొన్నారు.

# ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో 13న జాబ్ మేళా

**జిల్లా ఇన్చార్జి ఉపాధి కల్పన అధికారిణి పి.సాహితి**



**జనగామ నవభూమి ప్రతినిధి మే 08 :**జిల్లా ఉపాధి కల్పన ఆధ్వర్యంలో.ఈనెల 13న ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగ అవకాశం కల్పించడానికి జాబ్ మేళా నిర్వహించబడునని ఈయొక్క అవకాశాన్నినిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరచుకోవాలనీ జిల్లా ఇన్చార్జిఉపాధి కల్పన అధికారిణి పి.సాహితీ తెలిపారు. ఈదిగువ తెలుపబడిన తెలుప బడిన వి2సి స్కిల్ డేవలప్ మెంట్ సెంటర్ కంపెనీలో ట్రైనింగ్ కమ్ ప్లేస్ మెంట్స్ కొరకు ఇంటర్వ్యూలు జరగుతాయనీ తెలిపారు.అర్హత, ఆసక్తి గల జనగామ జిల్లా, ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడాటా రెస్యూములతో పాటు విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో ఈ నెల13న మంగళవారం ఉదయం 10.30 గంటలకు జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా జిల్లా ఇన్చార్జి ఉపాధి కల్పనా అధికారిణి పి.సాహితి కోరుతున్నారు.వివరాల కొరకు జె.గీత సీనియర్ అసిస్టెంట్, మొబైల్ నెంబర్7995430401సంప్రదించ గలరనీ స్థలం సమావేశపుగది ఎస్-8 కలెక్టర్ కార్యాలయ సముదాయము జనగామనీ తెలిపారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఇసుక లారీ -వ్యక్తి మృతి

**కాటారం,మే 8 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కాటారం - భూపాలపల్లి జాతీయ రహదారి పై చింతకాని క్రాస్ సమీపంలో గురువారం రోజున ఇసుక లారీ బైక్ ను డీ కొట్టడంతో కాటారం మండలం దన్వాడ గ్రామానికి చెందిన తుల్సేగారి రాజలింగు (55) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే కాటారం మండలం దన్వాడ గ్రామానికి చెందిన తులసేగారి రాజలింగు గురువారం రోజున మధ్యాహ్నం పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై కొత్తపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా మహాదేవపూర్ నుండి వస్తున్న టీజీ 02 టి 0191 అను నెంబర్ గల ఇసుక లారీ చింతకాని క్రాస్ సమీపంలో అతి వేగంగా వచ్చి ఓవర్ టేక్ చేసి రాజలింగు నడుపుతున్న బైక్ ను బలంగా డీ కొట్టడంతో రాజలింగు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న కాటారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి,ఇసుక లారీ నీ సీజ్ చేసి,కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.ఇసుక లారీ లతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించు కోవడం లేదని మృతుని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.జాతీయ రహదారి పై వాహనాలకు సుమారుగా రెండు గంటల పాటు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.కాటారం సీఐ నాగార్జున రావు,ఎస్ఐ అభినవ్,ప్రొబిషనరీ ఎస్ఐ






గీతా రాథోడ్లు సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడి ట్రాఫిక్ క్లియర్ చేసారు.పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ కాటారంలో ఇసుక లారీలతో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్న మంత్రి శ్రీధర్ బాబు చోద్యం చూస్తున్నాడని,అధికారం లోకి వచ్చిన తర్వాత రెండు రోజుల లోనే ఇసుక లారీ లను ఆపేస్తామని హామీ ఇవ్వడంతో ఈ ప్రాంత జనాలు ఓట్లేసి గెలిపించిన మంత్రి మాత్రం మాట నిలబెట్టు కోలేదని పేర్కొన్నారు.ఇసుక లారీల క్రింద పడి ప్రాణాలను,కాళ్ళు,చేతులను కోల్పోతున్న కూడా పట్టించుకునే నాథుడే లేరని ఆరోపించారు. ఈ రోజు మంత్రి స్వగ్రామం దన్వాడకు చెందిన వ్యక్తి ఇసుక లారీ ఢీ కొన్న ఘటనలో ప్రాణాలు కొల్పాయాడని,ఇప్పటికైనా ఇచ్చిన హామీని గుర్తు తెచ్చుకుని ఈ ప్రాంతంలో ఇసుక లారీ లను కట్టడి చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని పలువురు డిమాండ్ చేశారు.

## రాష్ట్ర సిఆర్టి సంఘం ఆధ్వర్యంలో

# మంత్రి సీతక్కకు వినతిపత్రం

◆ **సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క** ◆ **కృతజ్ఞతలు తెలియజేసిన సిఆర్టిలు**



**భూపాలపల్లి/మహాముత్తారం మే08:** రాష్ట్ర ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ యొక్క సమస్యలపై బుధవారం రోజు మంత్రి సీతక్క గారితో రాష్ట్ర సిఆర్టి ల సంఘం చర్చించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిఆర్టి ల సంఘం అధ్యక్షుడు అజ్మీర జయపాల్ నాయక్ తెలియజేశారు. జనవరి 3, 2025 నాడు జరిగిన రివ్యూ మీటింగ్ లో ఆరోజు ప్రస్తావించిన అంశాలపై ఏమేమి పూర్తయినాయి, ఏమేమి కాలేదు, ఇంకా ఏమేమి కావాలి అనే దానిపై గౌరవ మంత్రివర్యులు సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ మరియు అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో %జ=% ల రాష్ట్ర కమిటీ విన్నపం మేరకు తేదీ:-07-05-2025 న మంత్రి గారి చాంబర్లో 27 నిమిషాల పాటు చర్చించడం జరిగిందన్నారు. అనివార్య కారణాల వల్ల చనిపోయిన సిఆర్టి ఉపాధ్యాయులకు తక్షణమే 30000/- అందజేసే విధంగా ఉత్తర్వులు వచ్చాయన్నారు. 10 నెలల జీతానికి బదులుగా 12 నెలల జీతం ప్రతి సంవత్సరం ఆటోమేటిక్ రెన్యువల్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఎంటిఎస్ ఫైనాన్స్ పర్మిషన్ తీసుకుని హైకోర్టు ఆర్డర్ ప్రకారంగా 2102 మంది ఉపాధ్యాయులకు 15 నుండి 25 రోజుల లోపల అమలయ్యే విధంగా



చూడాలని కోరడం జరిగిందన్నారు. 61 సంవత్సరాలతో కూడిన ఎంటిఎస్ ఇవ్వాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు ఆదేశించారని తెలియజేశారు. కోర్టు ఆదేశాలు లోబడి 229 మంది సీఆర్టీలకు రెగ్యులర్ చేయడం జరుగుతుంది తెలిపారు. ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలో తొలగించబడిన సి ఆర్ టి లకు వెంటనే విధులకు తీసుకోవడానికి కమిషనర్ గారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. సిఆర్టి వ్యవస్థలో ఆర్థిక పరమైన అంశాలను మరియు పాఠశాల సంబంధించిన సామాజిక అంశాలలో వ్యవస్థను పక్కదారు పట్టిస్తూ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్న తెలంగాణ రాష్ట్రం లో 25 మంది సీఆర్టీ లపై విచారించి ఒకవేళ దోషులుగా నిరూపణ అయితే తగు చర్యల తీసుకోవడానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రతి జిల్లాలో ఒకే పాఠశాలలో పనిచేస్తు 8 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్క సిఆర్టికి మార్పులు చేర్పులు చేయడానికి అడిషనల్ డైరెక్టర్ అన్ని జిల్లాల్లో ఆదేశాలు దారి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పదో తరగతిలో 95% ఉత్తీర్ణ సాధించినందుకు రాష్ట్రంలో పనిచేస్తున్న సిఆర్టిల అందరినీ మెచ్చుకొని మంత్రి సీతక్క గారు రాష్ట్ర కమిటీకి అభినందలు తెలిపారు. ఈ సమావేశంలో మా లోతు సోమేశ్వర్ రాష్ట్ర అధ్యక్షులు, పోదెం రవీందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, లావుడియా హరిలాల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ధరావత్ బాలాజీ రాష్ట్ర కోఆర్డినేటర్, శ్రీను రాష్ట్ర కోశాధికారి, జైపాల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ నవభూమి ప్రతినిధి మే 08 :**యువత మాదక ద్రవ్యాల మాయలో పడకుండ బంగారు భవిష్యత్తు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కలెక్టరెట్లోని కాన్ఫరెన్స్ హల్లో జిల్లామహిళాశిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో నషా ముక్తి అభియాన్ క్రింద అవగాహన కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా..మాదక ద్రవ్యాల వాడకం నిర్ములన మీద గ్రామస్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు అటెండర్స్, మహిళా ఉద్యోగిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మహిళలు గ్రామాల్లో పురుషులు,యువతీ యువకులు మత్తుమందు,ఆల్కహాల్,గంజాయి వంటి వాటికి దూరంగా ఉండే విధంగా అవగాహన కలిగించాలన్నారు మాదక ద్రవ్యాల వాడకం వల్లకలిగే అనారోగ్యసమస్యలను వివరించా లన్నారు మన జిల్లా.మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏర్పడేందుకు అందరూ కృషి చేయాలన్నారు.అనంతరం..కంచి వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ ఏన్జివో ఆధ్వర్యంలో.అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని పురస్క రించుకొని కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే



అటెండర్స్కి, ఆశాకార్యకర్తలకి, పారిశుద్ధ్య కార్మికులకి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి మహిళ కుటుంబంలో, సమాజంలో కీలక పాత్రను పోషిస్తుందన్నారు ప్రతీ అమ్మ.తన పిల్లలని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని.. మాఅమ్మ కూడా తనను అలాగే పెంచడం వలనే ఈనాడు ఈస్థాయిలో ఉన్నాననిఈసందర్భంగా కలెక్టర్ వారి అమ్మ గొప్ప దనాన్ని గుర్తు చేసుకున్నారు ప్రతి మహిళ ఉన్నతమైన విలువలను కలిగి ఉంటారని.. వారి పిల్లలను క్రమశిక్షణతో శ్రద్ధతో పెంచు తారన్నారు.అమ్మసేవలనువెలకట్టలేమనిఅందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేశారు ఈకార్యక్రమంలో డిడబ్ల్యూవో ఫ్లోరెన్స్,డిఆర్డివో వసంత,డిపిఓ స్వరూప,తిరుమల బ్యాంక్ చైర్మన్, కంచి వెల్ఫేర్ సొసైటీ పరమేశ్వరి శర్మ, హెల్త్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారాన్ని తీసుకోవాలి

◆ **యునోసెఫ్ ప్రతినిధి క్యాతి వాట్స్**



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 08 :**ఆరోగ్యవంతమైన సమాజం కావాలంటే గర్భిణీ స్త్రీలు కచ్చితంగా పోషక ఆహారాన్ని తీసుకోవాలని అప్పుడే పుట్టబోయే బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని యునోసెఫ్ ప్రతినిధి క్యాతి వాట్స్ అన్నారు.పురపాలక కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం యు ఎస్ ఎఫ్ ఢిల్లీ, రాష్ట్ర ప్రతినిధుల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వెటర్నరీ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శిల్ప తో కలిసి ఆమె పోచంపల్లి ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలతో పాటు వారికి అందిస్తున్న ఔషధాల గురించి ఆమె ఆరా తీశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలతో ముఖాముఖిగా మాట్లాడుతూ ఆరోగ్య బృందం అందిస్తున్న ఐరన్ సేవలతో పాటు వారికి అందుతున్న సేవల విషయంనీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ



స్త్రీలకు బాలింతలకు ముఖ్యంగా పోషకాహారాన్ని క్యాల్షియం లోపం ఏర్పడుతుందని దీని నివారించడానికి పోషకాహారంతో పాటు ఐరన్ పోలిక్ , పోలిక్ యాసిడ్ మాత్రలు వాడే విధానాలను వివరించి వాడే విధంగా ప్రయోజనాల విషయాలను వారికి తెలియజేయాలని ఆమె ఆరోగ్య సిబ్బందిని సూచించడం జరిగింది. రాష్ట్రంలో మాతా శిశు ఆరోగ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలు గ్రామీణ ప్రాంతంలోని ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ కి అందే విధంగా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్, ఉప జిల్లా వైద్యాధికారి యశోద మండల వైద్యాధికారి శ్రీవాణి ,హెల్త్ ఎడ్యుకేటర్ వసంత ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతిరెడ్డి, సూపర్వైజర్లు శ్రీనివాస్, శ్రీదేవి ,ఆరోగ్య కేంద్రం నర్సింగ్ ఆఫీసర్ లావణ్య ,ఫార్మసిస్ట్ ప్రదీప్, ల్యాబ్ టెక్నీషియన్ పద్మ, ఆరోగ్య కార్యకర్తలు భవాని, నాగమణి ,సుమతి, జానకి, అనురాధ, సునీత, లక్ష్మణ్ బాబు, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# జయహో.. భారత్...

**"ఆపరేషన్ సింధూర్" చారిత్రాత్మక నిర్ణయం**

**ఉగ్రవాద శాశ్వత నిర్మూలన మన లక్ష్యం**



**మంగపేట మే 8 (నవభూమి):** జమ్మూ కాశ్మీర్ మహోల్గం ఉగ్ర దాడిని తిప్పికొడుతూ భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై చేసిన ఆపరేషన్ సింధూర్ సూపర్ సక్సెస్ అయిందని టి డబ్ల్యూ ఐజేయు యూనియన్ చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు ఈసంపల్లి సురేందర్ స్పందిస్తూ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం సైన్యం యొక్క వీర పరాక్రమాలకు ఇది నాంది సుమారు 25 మంది హిందువులను విచక్షణ రహితంగా చంపిన ఉగ్రవాదులను దాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాను కు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ ద్వారా తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి భారత దేశం దెబ్బ పాకిస్తాన్ కి రుచి చూపించిందని సామాన్య ప్రజలకు ఎటువంటి నష్టం లేకుండా మన భారత సైన్యం చేసిన ఈ ఆపరేషన్ విశ్వవ్యాప్తంగా భారత్ గొప్పతనాన్ని మరోసారి చెప్పిందని ఇదే స్ఫూర్తితో ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు మరిన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని యావత్ భారత ప్రజలు ఒకటై! భారత సైన్యానికి భారత ప్రభుత్వానికి అండగా ఉంటారని భవిష్యత్తులో ఉగ్రవాదం అనే ఊసే రాకుండా చేసే విధంగా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని టి డబ్ల్యూ ఐజేయు యూనియన్ చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కోరారు అలాగే ఈ ఉగ్రవాదుల దాడిలో అమరులైన వీరులకి మరోసారి నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని అన్నారు.

# మల్లూరు గుట్టకు బస్సు సర్వీస్ ప్రారంభం




**మంగపేట, మే 08(నవభూమి):**ఏటూరునాగారం నుండి మంగపేట మండలం మల్లూరు గుట్టకు బ్రహ్మోత్సవాల సందర్భంగా బస్సు సర్వీసును గురువారం ఆలయ కార్యనిర్వాహణ అధికారి సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు అధికారులు కలిసి ప్రారంభించారు. నేటి నుండి ఈ నెల 17వరకు బస్సు సౌకర్యం అందుబాటులో ఉంటుందని కావున భక్తులు వినియోగించుకోవాలని కోరారు.

# బమ్మెర పాఠశాలలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన హెచ్ఎమ్


**పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి.**

**తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం..**




**జనగామ-(నవభూమి):**జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో,వేసవికాలంలో విద్యార్థుల అభ్యసనను కొనసాగించడానికి పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సామాజిక నైపుణ్యాలు, శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును బొమ్మెర పాఠశాలలో బుధవారం నుండి 25వ తేదీ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి తెలిపారు.ఈ క్యాంపులో స్పోర్ట్స్ అండ్ గేమ్స్, స్కిల్స్ - డ్యాన్స్, స్పోకెన్ ఇంగ్లీష్,డ్రాయింగ్ విభాగాలలో శిక్షణ ఇవ్వబడును అని తెలిపారు. కావున బమ్మెర గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదివే 06 నుండి 18 సంవత్సరాలలోపు విద్యార్థులందరూ ఈ సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బమ్మెర గ్రామ ఉపాధ్యాయులు రామ్మోహన్ రావు,మంజుల మేడం,సమ్మర్ క్యాంపు వాలంటరీ జంపాల సౌమ్యరాజు,రాసాల నందిని, జంపాల రాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతి చెందిన బిఆర్ఎస్ నాయకుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మంగపేట, మే 08(నవ భూమి ):**మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు,బెల్లి కుమార్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 41వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మండల యూత్ నాయకులు గౌని రమేష్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి రేసు రమేష్ , గ్రామ యూత్ అధ్యక్షులు పానుగంటి లవణ్,పార్టీ నాయకులు అంతటి వెంకటేష్, పోగు ఆదినారాయణ, జీగట శ్రీనివాస్, అన్నల వెంకన్న, రాసకొండ వెంకన్న,కంద్ర వెంకటేశ్వర్ రావు,నైనారాపు కేశవులు, జగటి నర్సయ్య, జీగాట నాగయ్య, తడికాల సతీష్, బోనగాని కుమార స్వామి, రేసు యాకన్నా, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధురాలు ఉన్నం భారతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు



**తిరుమలాయపాలెం నవ భూమి మే 8 :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని కేశ్వపురం గ్రామానికి చెందిన ఉన్నం భారతమ్మ ఇటీవల మృతి చెందగా వారి దశ దిన కర్మ సందర్భంగా భారతమ్మ. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు రాయల రాజా యడ్లపల్లి నవీన్ తెట్టెలపాడుగ్రామ మాజీ సర్పంచ్ పూసులూరి నరేందర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నం రాజశేఖర్ షేక్.కరీం. జోగులపాడు మాజీ సర్పంచ్ నల్లబెల్లి లింగన్న .సుదర్శన్ తాత రవీందర్ చామకూరు రాజు పరికపల్లి చంద్రశేఖర్ బోడ మంచ నాయక్ జక్కుల వీరన్న వీరెల్లి నవీన్ ఏట్కూరు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు

### జిల్లాఆర్టీఏశాఖ మెంబర్,చిలువేరు.అభిగౌడ్



**జనగామ నవభూమి ప్రతినిధి మే 08 :**తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి పొన్నం.ప్రభాకర్కు జిల్లాఆర్టీఏ శాఖ మెంబర్ చిలువేరు.అభిగౌడ్ గురువారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా మంత్రిపొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్క రించుకుని పట్టణ చౌరస్థలో ఘనంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ హాస్పిటల్లో పండ్లు,బ్రెడ్ లను పంపిణి చేశారు ఆర్టీఏ మెంబర్ చిలువేరు అభిగౌడ్ కాంగ్రేస్పార్టీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో కీలకంగా పనిచేసి అందరికి స్ఫూర్తి దాయకంగా ఉండేలా ఎన్.ఎస్యుఐ నుండి రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి రాష్ట్ర మంత్రిగా పొన్నం. ప్రజలకు సేవలందించడం చాలా గొప్ప స్ఫూర్తిదాయకమన్నారు.వారు జీవితంలో మరింత ఉన్నత స్థానంలో ఉండేలా మన్ననలు పొందుతూ ప్రజల ఆశీర్వాదం ఉండాలని ప్రజల మధ్యలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా బి.సి సెల్ అధ్యక్షులు లోకకుంట్ల ప్రవీణ్, దూడల సిద్దయ్య, బోరెల్లి సిద్ధులు మోర్తాల ప్రభాకర్ పిట్టల సతీష్ నోముల రాజేష్ జోగు అనిల్ రేవెల్లి శ్రీశైలం కర్ర రాజశేఖర్ బండారు శ్రీనివాస్ వేముల మల్లేష్ ,జక్కుల.వేణు మాధవ్ గుజ్జుల మధు , యువజన కాంగ్రేస్ మండలఉపాధ్యక్షులు నరేష్,ఎన్ఎస్యుఐ నాయకులు కార్తీక్,శ్రవణ్,గుణ,అభిషేక్, హరి పండు,బిసిసెల్ నాయకులు రాజశేఖర్, కృష్ణ మని తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలతో ప్రజల ఇక్కట్లు

### అంబులెన్సుకు దారివ్వని ఇసుక లారీలు

### లారీలను నియంత్రించే వారు లేరా?



**మంగపేట, మే 08(నవభూమి):**మంగపేట మండలంలో ఇసుక ర్యాంపుల నుండి రోజు వందల సంఖ్యలో ఇసుక లోడ్‌తో ఉన్న లారీలు తిరుగుతుంటాయి. ఈ లారీల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు నడుపుతుండటం తో వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. గురువారం చుంచుపల్లి వద్ద ఇసుక లారీలతో అటుగా వెళ్లే అంబులెన్సు కు కూడా దారివ్వలేదని ప్రజలు వాపోతున్నారు.చుంచుపల్లి లో రోడ్డుకు ఇరువైపుల గంటల తరబడి లారీలు నిలుస్తుండటం తో అటుగా ప్రయాణించే ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ బస్సులు గంటల తరబడి ట్రాఫిక్ జాం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.నిత్యం లారిలతో ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## పాలకుర్తిలో శ్రీ వెంకటేశ్వర జానపద కళాక్షేత్ర బృందం భారీ ర్యాలీ

**పాలకుర్తి నవభూమి మే 08 :**తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో..శ్రీ వెంకటేశ్వర జానపద కళాక్షేత్ర బృందం సంస్థ నిర్వాహకులు గడ్డం హరికృష్ణ ఆధ్వర్యంలో..జానపద కళ మహొత్సవం ర్యాలీ పాలకుర్తి మండలంలోని గుడివాడ చౌరస్తా నుండి, రాజీవ్ చౌరస్తా వరకు బుధవారం కళాకారులతో భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్ చౌరస్తాలో కళాకారులు తమ కళలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ..ఒగ్గు డోళ్లు డప్పులు, జానపద కళాకారులుబోనాల కోలాటం,చిందు యక్షగానం గంగిరెద్దుల విన్యాసాం శారదా కళాకారులు ఈ ప్రదర్శనలు ప్రజలను ఎంతోగానో ఆకట్టుకున్నాయని తెలిపారు.

## పక్కాగా కేంద్రాల నిర్వహణతో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మే 08 :**ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంతో సజావుగా సాగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారంజనగామ మండలం పెద్దపహాడ్, గోపరాజు పల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,తేమ శాతం వచ్చిన ధాన్యన్ని ఆలస్యం కాకుండా వెనువెంటనే తూకం వేయించి ట్యాగ్చేసిన మిల్లులకుతరలించా లన్నారు.కేంద్రాలలో ప్రభుత్వ నాంస్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అన్ని కొనుగోలు కేంద్రాలలో గన్నిసంచులు, అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు రైతుల ఖాతా వివరాలను ఎలాంటి ఆలస్యం కాకుండ ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలించాలని సూచించారు, రవాణా సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, డిమాండ్కు అనుకూలంగా లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోమార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో

# జిల్లాను ముందుంచాలి


జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మే 08 :**ఆరోగ్యకార్యక్రమాల లక్ష్యసాధనలోజిల్లాను ముందించాలని,నిరుపేదలకు వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించ కూడదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారుజిల్లా వైద్య ఆరోగ్య అధికారులతోకలసి గురువారం కలెక్టరెట్లోని కాన్ఫెరెన్స్ హాల్లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పని తీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ప్రతిసామాజిక ఆరోగ్య కేంద్రములో ప్రసూతి సేవలతో పాటు డెలివరీలు నెలకు 50కి తగ్గకుండా,ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో15కి తగ్గకుండాడెలివరీలుచేయాలనిసూచించారు అలాగే గర్భిణస్త్రీకి సంబందించిన రిజిస్ట్రేషన్ మొదలుకొని ప్రసూతి అయ్యే వరకు సేవాలోపం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తర్వాత గర్భిణీ ప్రసూతిసేవల్లో ఎలాంటి లోపం జరుగ కుండా అవసరమైతే పైఆసుపత్రులకు సమయాభావం లేకుండా తొందరగా పంపించాలన్నారు.జిల్లాలోమాతృమరణాలు సున్నాకు తీసుకురావాలని సూచించారు ప్రతి సబ్ సెంటర్లో రోజుకి 50కి తగ్గకుండా ఓపి సేవలు నిర్వహించాలని.అలాగే సబ్ సెంటర్ స్థాయిలో రిజిస్టర్లురికార్డులుపూర్తిగా నవీకరించాలని అలాగే అన్ని రిజిస్టర్లలో వివరాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్సిడిసేవల వివరాలు తప్పులు లేకుండా ప్రతివిషయం పూర్తిగారికార్డుచేయాలన్నారు.టీబీపై ప్రత్యేకశ్రద్ధ తీస్కుంటూ సబ్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో సమీక్షా సమావేశాలు ఏర్పాటుతో టీబీ నోటిఫికేషన్ పెంచాలని వైద్యాదికారులకు సూచించారు.జిల్లాలో అంగన్వాడికేంద్రాలలోనిర్వహిస్తున్న కంటిపరీక్షలను జూన్15నాటికి పూర్తీ చేయాలనీ ఆర్బిఎస్కె టీంలకుసూచించారు .జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి పంపే రక్త నమూనాలను కనీసం 25కి తగ్గ కుండా టిహబ్కి పంపాలన్నారు .ఈఎండా కాలములో వడదెబ్బకి సంబందించిన అవగాహన కార్యక్రమాలు, తగిన ఆరోగ్య సలహాలు, తగినన్ని ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.చివరిగా.ప్రతి ఒక్కరు సమయ పాలన పాటించి ప్రజలకు వైద్యసేవల%శీ%దించడంలో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. లేనిపక్షంలో అట్టి ఉద్యోగులపైశాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .ఈసమీక్షా సమావేశ%శీ%లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కె.మల్లిఖార్జున్ రావు, జిల్లా తెలంగాణ వైద్యవిధానపరిషత్ కోఆర్డినేటర్ డా.వీరంజనేయులు,జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.డి.రవీందర్ గౌడ్, డా.స్వర్ణ కూమారి, డా.సుధీర్, డా.అశోక్ కుమార్, డాకమల్ హసన్,సామాజికఆరోగ్య కేంద్రాల సూపరింటెండెంట్లు, స్పెషలిస్ట్ వైద్యులు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధి కారులు, జిల్లావైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో

# ఎకరాకు రూ.1.25లక్షల ఆదాయం

- అంతర్ పంటలతో అదనంగా 40నుండి రూ.50వేల ఆదాయం
- డ్రిప్ పై రాయితీ, నిర్వహణ ఖర్చు చెల్లింపు
- జిల్లా మేనేజర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి






**మిర్యాలగూడ (దామరచర్ల) నవభూమి, మే 8:-** ఆయిల్ ఫార్మ్ సాగు లాభాల పంట పండిస్తుందని, అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుందని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్గొండ జిల్లా మేనేజర్ డాక్టర్ కె.మధుసూదన్ రెడ్డి అన్నారు. దామరచర్ల మండల కేంద్రంలో గురువారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై పతంజలి ఫుడ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ యొక్కప్రాముఖ్యత, సాగు విధానం, భవిష్యత్ అవకాశాల గురించి రైతులకు వివరించారు. పామ్ ఆయిల్ పంట రైతు ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచే పంట అన్నారు, ప్రతి రైతు కేవలం ఒక పామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి రూ.1.25 లక్షల నికర ఆదాయం పొందవచ్చని, అంతర పంటలు వేసినట్లయితే, అదనంగా మరో రూ. 40-50 వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని సూచించారు. దేశంలో ప్రస్తుతం 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందన్నారు. ఇందులో 6.5 లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా 2.5 లక్షల ఎకరాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు తెలంగాణలోనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహకాలను అందిస్తోందని, ముఖ్యంగా బిందు సేద్యంకై సబ్సిడీ, ఎస్సి, ఎస్టీ రైతులకు 100శాతం రాయితి, బిసిలకు 90 శాతం , ఓసిలకు 5 ఎకరాల లోపు ఉంటే 90 శాతం, 5 ఎకరా లకు ఎక్కువ ఉంటే 80 శాతం రాయితిని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మొక్కల కొనుగోలుపై ప్రభుత్వం సబ్సిడీనీ అందజేస్తుందని, ఒక్క మొక్కకు రైతు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదే విధంగా ప్రతి ఎకరానికి రూ. 4,200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తోందన్నారు. రైతులు సమయాన్ని వృధా చేసుకోకుండా తక్షణమే పామ్ ఆయిల్ తోటలను వేయాలని ఆయన సూచించారు. ఆయిల్ పామ్ ఉత్పత్తి సాంకేతికతను రైతులకు వివరించారు. ఫీల్డ్ అసిస్టెంట్స్ రామేశ్వర్, రాజా గ్రామంలో తిరిగి అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతులు శ్రీను, జీడయ్య, మొయినొద్దీన్ తమ అనుభవాలను పంచుకున్నారు. గ్రామంలోని కొంత మంది రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకొచ్చి, అవసర పత్రాలను ఫీల్డ్ సిబ్బందికి అందజేశారు. సమావేశంతో గ్రామ రైతుల్లో మంచి స్పందన వచ్చిందని సుధాకర్ తెలిపారు.

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు

- పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో నియోజకవర్గాల వారిగా పరిశీలకుల నియామకం






**మహాముత్తారం మే08 నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గాల వారిగా పరిశీలకుల నియామకం చేపట్టింది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పరిశీలకులను నియమించింది. అందులో భాగంగానే పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించింది. పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలో ఆపార్టీ కి ఇప్పటికీ ఓటు బ్యాంకు ఉండటంతో సంస్థాగతంగా బలోపేతం చేయడానికి గ్రామ,వార్డు,మండల, డివిజన్,పట్టన కమిటీల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీకీ పూర్వవైభవం తెచ్చేందుకు కార్యకర్తలు అభిమానులు సిద్ధమవుతున్నారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలమేరకు రాష్ట్ర నాయకులు తెలంగాణ లోని అన్ని నియోజకవర్గాల పై ప్రత్యేక దృష్టి సారించారు. ఈనేపద్యంలో పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలో ఆపార్టీ నీ మరింత బలోపేతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో బాగంగా పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక్కో నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున పరిశీలకులను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ తెలియజేసింది. పెద్దపల్లి పార్లమెంటులోని పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి నిమ్మకాయల ఏడుకొండలు, కోటగిరి పాపయ్య, మంథని కి ఉప్పుల రామక్రిష్ణయ్య, మని రాంసింగ్, రామగుండం నియోజకవర్గానికి అందె భాస్కరాచారి, తలారి రాజు, ధర్మపురికి అక్కపాక తిరుపతి, పెద్దపెల్లి సత్యనారాయణ, మంచిర్యాలకు కోల కిషన్ రావు,యుండి షరీఫా, బెల్లంపల్లి కి ఓరుగంటి భార్గవ్ రామ్, వాసాల సంపత్, చెన్నూర్ నియోజకవర్గానికి ముదిగంటి దామోదర్ రెడ్డి, సంగెం రాజు లను రాష్ట్ర పార్టీ పరిశీలకులు గా నియమించింది. వీరంతా ఈనెల 15 లోపు పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని మండలాల,పట్టణ,గ్రామ కమిటీల నియామకం చేసి రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపించాలని ఆదేశించింది. దీంతో ఈ ప్రాంతంలోని తెలుగు తమ్ముళ్లలో నూతన ఉత్సాహం నెలకొంది.

## మతం ముసుగులో ఆడబిడ్డల సిందూరాన్ని తుడిచిన పాకిస్తాన్

# ఉగ్రమూకలకు భారత సైన్యం సరైన రీతిలో సరైన జవాబు






**మిర్యాలగూడ నవభూమి మే 8:-** మతం ముసుగులో ఆడబిడ్డల సింధూరాన్ని తుడిచిన పాకిస్తాన్ ఉగ్రమూకలకు భారత సైన్యం సరైన రీతిలో ఆపరేషన్ సింధూర్ పేరుతో సరైన జవాబు చెప్పిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అయన నల్గొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు భారత సైన్యానికి మద్దతుగా నిర్వహించిన సంఘీభావ ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత సైన్యానికి మద్దతుగా నకిరేకల్ లో ర్యాలీ నిర్వహించడం సంతోషకరమని అన్నారు. పహల్గాం దాడి అమానుషమని, మతాన్ని అడ్డం పెట్టుకుని ఉగ్రవాదులు మన ఆడబిడ్డల సింధూరాన్ని తుడిచివేశారని, పాకిస్తాన్ మూకలకు గత వారం రోజుల్లో ఆలోచించి ఆపరేషన్ సింధూర్ తో దాడులు జరిపి కాశ్మీర్ దాడిలో పాల్గొన్న ఉగ్రమూకలందరినీ హతమార్చి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్ర పక్షాన భారత సైన్యానికి మద్దతుగా ఉన్నామని, రాష్ట్ర ప్రభుత్వం తరపున భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. అన్ని సెక్టర్ల సైన్యానికి ప్రభుత్వ మద్దతు ఉంటుందని రాబోయే రోజుల్లో తెలంగాణ అన్ని రకాల సహాయ సహకారాలను సైన్యానికి అందిస్తుందని, కేంద్రానికి తోడుగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్, మిర్యాలగూడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, మందుల సామెల్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,ఇంచార్జి అదనపు కలెక్టర్ (రెవిన్యూ), మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మే 08 :**తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు. కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం తెలిపారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఆసక్తి అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీసేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చునని,ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.అభ్యర్థుల అర్హతలు వివరాలను తెలిపారు.ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60శాతం మార్కులతోఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్)డిప్లొమా (సివిల్)బి.టెక్ (సివిల్) ఇతర సమానమైన అర్హత కలిగి ఉండాలన్నారు.దరఖాస్తు విధానం తెలిపారు.దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి 17వతేది వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ.100/- చెల్లించి పొందవచ్చునన్నారు.దరఖాస్తుల సమర్పణకు:ఈనెల 17వరకూ(మీ సేవ కేంద్రాల్లో మాత్రమే)అని తెలిపారుఫీజు వివరాలు తెలిపారు.ఓసి అభ్యర్థులకు రూ10,000లని, బీసీఅభ్యర్థులకురూ5,000ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500/లని తెలిపారు.లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ విడుదల అయిన ఈనోటిఫికేషన్ సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి:


### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి మే 08 :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వివిధ గ్రామాల,కాంగ్రెస్ కార్యకర్తల పలు వివాహ వేడుకల్లో, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా బుధవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ..వివాహం ఓ పవిత్రమైన బంధం.కుటుంబ విలువలు, సాంప్రదాయాలను నిలబెట్టే వేడుకలు సమాజంలో ఐక్యతకు దోహదపడతాయి, అని తెలిపారు.అనంతరం బృందావన్ గార్డెన్‌లో రాయపర్తి మండలానికి చెందిన యువజన నాయకుడు శేఖర్ యాదవ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ, యువత నాయకత్వ లక్షణాలతో ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.యువత దేశ భవిష్యత్తు కావడంతో, వారి శక్తిని ప్రజాసేవకు ఉపయోగించాలని పిలుపునిచ్చారు.అనంతరం, వావిలాల గ్రామంలో జరుగుతున్న మరో వివాహ మహొత్సవంలో పాల్గొని, గ్రామ పెద్దలు, నాయకులతో కలిసి ఆత్మీయంగా మమేక మయ్యారు.వివాహ వేడుకల్లో భాగంగా గ్రామ ప్రజలతో సంభాషించి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రేస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు కొడకండ్ల మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యకాంతరావు,యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్,ఎడవెల్లి సోం మల్లయ్య, రిటైర్డ్ డాక్టర్ గద్దల యకసోమయ్య, పన్నీరు వెంకన్న,మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, నారగొని ఎల్లయ్య,మేడారపు సుధాకర్, భాస్కర్ రెడ్డి,నలమాస రమేష్,పెనుగొండ రమేష్, గడ్డం వరుణ్ బాబు,ముస్లిం నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ కలిగి ఉన్న సర్వేయర్లు దరఖాస్తులు చేసుకోవాలి

### పాలకుర్తి ఎంఆర్ఓ నాగేశ్వరచారి



**పాలకుర్తి నవభూమి మే 08 :**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశాల మేరకు..జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని గల స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని ఓ సమావేశంలోఎంఆర్ఓ నాగేశ్వర చారి,భూ సర్వేలు చేసేందుకు లైసెన్స్ కలిగి ఉన్న సర్వేయర్లు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని బుధవారం తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంఆర్ఓ నాగేశ్వర చారి మాట్లాడుతూ..భూమికి సంబంధించిన సేవలను కోరుకునే పౌరుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన భూ భారతి (భూమిలో హక్కుల రికార్డు) చట్టం, 2025ను తీసుకొచ్చిందని తెలిపారు.ంవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ సహాయంగా రాష్ట్రంలో దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్‌లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు.ఈ లైసెన్స్డ్ సర్వేయర్‌లకు శిక్షణ ఇచ్చి జిల్లాల్లో భూ సర్వేల కోసం నియమిస్తారన్నారు.సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిందని, తేదీ 05.05.2025 నుండి 17.05.2025 వరకు రాష్ట్రవ్యాప్తంగా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తుందని తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యూడైస్ం పోర్టల్‌లో నమోదు అవ్వాల్సిందే

**కొత్తగూడెం మే 8 నవభూమి ప్రతినిధి:** ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యూడైస్ం పోర్టల్ లో కచ్చితంగా నమోదు కావాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి లో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతంలో బాలికల కంటే బాలురు వెనుకబడి ఉండటానికి గల కారణాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు ను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ లో కూడా డిజిటల్ ఎడ్యుకేషన్, ఫేషియల్ అటెండెన్స్ ప్రవేశ పెట్టేలా చూడాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో అతిపెద్ద మైదానాలు ఉన్నప్పటికీ ఇంకుడు గుంతల నిర్మాణం జరగడం లేదని, వెంటనే అన్ని కళాశాలల్లో ఎకరాకి ఐదు ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ కళాశాలలో పరీక్షకు హాజరైన సంఖ్యకు, యూడైస్ం లో నమోదుకు చాలా తేడాలు ఉన్నాయని, కళాశాల ప్రిన్సిపాల్ లను పిలిపించి జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అందరూ ఇక్కడే విద్యార్థులందరినీ యుడైస్ ప్లస్ పోర్టల్ లో నమోదు చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి, కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



## గంగాదేవి తల్లికి మాజీ మంత్రి ఎర్రబెల్లి ప్రత్యేక పూజలు

### బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి మే 08 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలం మంచుప్పల గ్రామంలో,గొల్లకురుమ ఆరాధ్య దైవం అయిన గంగాదేవి తల్లికి బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...యాదవ సోదరుల ఆరాధ్య దేవత అయిన గంగాదేవి తల్లిని భక్తిశ్రద్ధలతో మన తెలంగాణ సాంప్రదాయమైన బోనంతో, చల్లని తల్లికి నైవేద్యం సమర్పించిన తర్వాత,వారి వ్యవసాయ భూములలో నైవేద్యాన్ని భూతల్లికి కూడా సమర్పించి వారి కుటుంబ సభ్యులను పాడి పంటలు పండాలని వారు వేడుకుంటారు.అలాంటి ఆ చల్లనితల్లి ఆశీస్సులు యాదవ సోదరులపైన మంచుప్పల గ్రామం పైన,పాలకుర్తి నియోజకవర్గం ప్రజల పైన ఉండాలని ప్రార్థించారు. అనంతరం గొల్ల కురుమ పెద్దలను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి జిల్లా మండల మరియు గ్రామ ముఖ్య నాయకులు గొల్ల కురుమ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మిత్ర బృందం



**మహాముత్తారం మే08 నవభూమి:** పలిమెల మండలం పంకేన గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన పాగే మధుకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. అతనికి భార్య ఒక నెల పాప ఉన్నారు. మిత్రుని మరణ వార్త సమాచారాన్ని తెలుసుకున్న 2012 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన కొంతమంది స్నేహితులు వారి గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. తమ స్నేహితుని చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధలో ఉన్న కుటుంబాన్ని ఓదారుస్తూ వారికి ఆర్థిక సహాయాన్ని చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు రత్నం లక్ష్మణస్వామి, సాగర్, రజనీకాంత్, చంద్రశేఖర్, రాజేష్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## జయహో భారత్....
## సెల్యూట్ ఇండియన్ ఆర్మీ

### పెద్దాపురం గ్రామానికి చెందిన మాజీ సైనికుడు
### పోలే శ్రీనివాస్ ఆర్మీ
### తలకొండపల్లి యువ నాయకుడు సురేష్ సూర్య ఇండియన్




**కల్వకుర్తి,తలకొండపల్లి,మే 8,నవభూమి ప్రతినిధి:-** పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రముకల 9 స్థావరాలను 25 నిమిషాల్లో భారత సైన్యం దాదాపు 80 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టిందని వారు వర్షం వ్యక్తం చేశారు దాడులు జరిగినప్పుడు మాక్ డ్రిల్ చాల ఉపయోగపడుతుందని వారు తెలియజేస్తూ....పహల్గం ఉగ్రదాడికి తగిన ప్రతిగా భారత సైన్యం నిర్దిష్టంగా ఉగ్రవాద శిబిరాలపై దాడులు జరిపిన విధానం ఈ చర్యలో అమాయక పౌరులకు ఏవిధమైన హాని కలగకుండా, కేవలం ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా భారత సైన్యం తన నైతిక విధేయతను నిరూపించుకుంది.ఉగ్రవాదంపై పోరాటంలో న్యాయమైన మార్గాలను అవలంబించినందుకు భారత ప్రభుత్వాన్ని, ముఖ్యంగా భారత సైన్యాన్ని అభినందించారు భారత సైన్యం చూపిన నియంత్రణ, నైపుణ్యం, మరియు నైతిక విలువలు ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కోరుకుంటూ ధన్యవాదాలుతెలియజేయడం జరిగింది.

## టూరిజం పార్కులోని ఏర్పాట్లను పరిశీలన

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 08 :**ఈనెల 15న పోచంపల్లి పట్టణ కేంద్రంలోని టూరిజం పార్కులో మిస్ వరల్డ్ పోటీలో పాల్గొంటున్న కంటెంట్లతో నిర్వహిస్తున్న చేనేత ర్యాంప్ వాక్ నిర్వహణ ఏర్పాట్లను గురువారం ఎస్ బి డి సి పి నర్సింహారెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా. స్థానిక చౌటుప్పల్ ఎసిపి మధుసూదన్ రెడ్డితో భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు, పనుల పరివేక్షణ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు ఏ ఆర్ డి సి పి శ్యాంసుందర్, ఏ ఆర్ అడిషనల్ డిసిపి ఎం. వెంకటరెడ్డి, ఎస్ డబ్ల్యూ ఎసిపి శైలజ కుమార్, సిఐ రాములు, ఎస్సై భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# తుంగభద్ర నదిలో ఇసుక దొంగలు పడ్డారు

**అలంపూర్, మే 7 :** తుంగభద్ర నదిలో ఇసుక దొంగలు పడ్డారు. రాత్రి, పగల తేడా లేకుండా జోరుగా ఇసుకను అక్రమంగా తరలించుకుపోతున్నా రు. అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే నడుస్తున్నదని నదీ పరీవాహక గ్రామా ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తె లంగాణ సరిహద్దు ప్రాంతమైన అలంపూర్ మ ండలం సింగవరం శివారులో తుంగభద్ర న ది ఇసుక మాఫియాకు సిరులు కురిపిస్తున్నది.వేసవిలో నదిలో నీరు తగ్గుముఖం పట్టడంతో ఇసుక అక్రమ రవాణా జోరందుకున్నది. ఏపీకి చెందిన మాఫియా జేసీబీలను తీసుకొచ్చి ఇసుకను తోడేస్తున్నారు. రోజుకు వందల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుక సీమ ప్రాంతాలకు తరలించుకుపోతున్నారు. అక్కడ డంపులు చేసి అవసరం మేరకు యథేచ్ఛగా ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారు. అక్రమార్జనే ధ్యేయ ంగా 'మూడు పువ్వులు-ఆరు కాయలు'గా వ్యాపారాన్ని కొనసాగిస్తూ జేబులు నింపుకొంటున్నారు.భయం నీడలో సింగవరం వాసులునది నుంచి ఇసుక తరలింపు భారీగా జరుగుతుంటే అడ్డుకోవాలంటే సింగవరం వాసులు జంకుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో ట్రాక్టర్లతో తరలిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీంతో 'మూడు జేసీబీలు-ఆరు ట్రాక్టర్లు' అన్న చందంగా దందా జోరందుకున్నది. స్థానికంగా ఉండే రైతులు, గ్రామస్తులు ఇసుక తరలింపు సమాచారాన్ని అధికారులకు చేరవేసినా ఫలితం లేదని పలువురు వాపోతున్నారు. ఆయా శాఖల్లో పని చేసే సిబ్బంది మాఫియాతో ఉన్న లింకుల కారణంగా అధికారులు దాడులకు వస్తుంటే ముందస్తు సమాచారం చేరవేస్తున్నారని ఆరోపించారు.అధికారులు పేరుకు మాత్రమే దాడులు చేస్తున్నారు కానీ.. మాఫియాను పట్టుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీమ మాఫియా అక్రమాలను చూసి కొందరు యువత ఇసుక తరలింపునకు సంబంధించిన పోస్టులను సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారు. అయినా సంబంధిత శాఖాధికారుల్లో చీమకుట్టినట్లు కూడా స్పందన లేదు.



ఇప్పటికైనా అధికారులు స్పందించి సీమ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే మన సహజ సంపద తరలిపోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. ఈ విషయమై స్థానిక ఎస్సై వెంకటస్వామిని వివరణ కోరగా.. గతంలో ఇసుక తరలింపు జరిగింది.. ప్రస్తుతం అటువంటిదేమీ లేదని కొట్టిపాశారు. ఇసుక తరలకుండా దాడులు ముమ్మ రం చేశామన్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఫొటోలు పాతవని తోసిపుచ్చారు.కేసీఆర్ పాలనలో ఇసుక రేణువు కూడా తరలలేదు మన వద్ద ఇసుక కొరత తీవ్రంగా ఉన్నది. ఇంటి నిర్మాణాల కోసంఇసుక కొనుగోలు చేసేందుకు నానా పాట్లు పడుతుంటే ఏపీలో మాత్రం ఇసుక ఫుల్‌గా లభిస్తున్నది. తుంగభద్ర నదిలో ఎప్పుడు పడితే అప్పుడు దర్జాగా తవ్వకాలు చేపడుతుండడంతో పుష్కలంగా లభిస్తున్నది. నదీతీర ప్రాంతాల ప్రజలు సొంత అవసరాల కోసం ఎడ్లబండ్లపైన ఇసుకను తరలిస్తుంటే.. పోలీసులు అడ్డుకుంటూ కేసులు పెడుతున్నారు. అయితే ఇసుక తవ్వకాలతో నదిలో జలాలు ఇంకిపోతున్నాయి.. సమీప ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.బోరు, బావులు ఎండిపోతూ పొ లాలకు నీరందని పరిస్థితి. పెట్టిన పెట్టుబడులు ఎల్లక.. సాగునీరు లేక రైతులు గోస పడుతున్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో సీమ మాఫియా నదిలోకి దిగాలంటే జంకేది. కానీ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో యథేచ్ఛగా తరలింపు కొనసాగుతున్నది. అధికార పార్టీ ఉన్నత స్థాయిలో ఉండే బడా నేతలు.. స్థానిక అధికారులతో సంప్రదింపులు జరిపి ఎవరి స్థాయిలో వారు అమ్యామ్యాలు సెట్ చేసుకొని మాఫియాతో చేతులు కలిపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి

# రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్

**వర్ధన్నపేట:** దేశానికి అన్నంపెట్టే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలతో పాటు పార్టీ అధిష్టానం కూడా నమ్మకం కోల్పోయిందని ఎద్దేవా చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందన్నారు. బుధవారం ఆయన వరంగల్ జిల్లా వర్ధన్నపేట, మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. అలాగే రాయపర్తితో పాటు తొర్రూరు, పెద్దవంగర, జనగామ జిల్లా దేవరుప్పులలో పార్టీ ముఖ్యకార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు ప్రణాళిక లేకుండా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంతో రోజుల తరబడి కాంటాలు కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనివల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిసి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడం లేదని, సకాలంలో డబ్బులు ఖాతాల్లో జమచేయడం లేదన్నారు. ప్రధానంగా సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి రైతులకు ఎగనామం పెడుతున్నదని ధ్వజమెత్తారు.ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ దివాలా తీసిందని చేసిన వ్యాఖ్యలతో ప్రపంచ స్థాయిలో రాష్ట్రం అప్రతిష్ఠ మూటగట్టుకున్నదన్నారు. భవిష్యత్‌లో ఏ కంపెనీ కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాదన్నారు. పాలన చేతగాని రేవంత్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో ఆరు చొప్పున ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను కేవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాళేశ్వరం ద్వారా సాగునీరు, 24 గంటల విద్యుత్, పంట ఉత్పత్తుల కొనుగోలు, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసింది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. ఇటీవల ఎలతుర్తిలో జరిగిన రజతోత్సవ సభ సందర్భంగా కేసీఆర్ చేసిన ప్రసంగం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని తీసుకువచ్చిందన్నారు.అంతం కాదిది ఆరంభం ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ టెర్రరిస్టులు పొట్టన పెట్టుకున్న అమాయకుల ఆత్మకు శాంతి కలుగుతుందని ఎర్రబెల్లి అన్నారు. మన సైన్యం ఉగ్రమూకల స్థావరాలను నేలమట్టం చేయడమే కాకుండా టెర్రరిస్టులను మట్టుపెట్టడంపై దేశం గర్విస్తున్నదన్నారు. తిండికి గతిలేకపోయినా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ దేశంపైకి ముష్కరులను ఉసిగొల్పుతున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాల్సిందేన్నారు. మన త్రివిధ దళాలు తలచుకుంటే పాకిస్థాన్ నామరూపాలు లేకుండా పోతుందని, ఇది ఆరంభమేనని, అంతం కాదన్నారు..ఇప్పటికే ప్రపంచ దేశాల మద్దతు



కూడబెట్టిన ప్రధాని మోడికి రాజకీయాలకతీతంగా దేశం మద్దతుగా నిలుస్తుందన్నారు. మన పక్క దేశమైన చైనా తన వైఖరిని స్పష్టం చేయాలని, ప్రపంచానికి హాని చేస్తున్న తీవ్రవాదాన్ని అంతమొందించడంలో భారత్‌కు బాసటగా నిలవాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న జవాన్లకు, త్రివిధ దళాలకు సెల్యూట్ చేస్తున్నానని ఎర్రబెల్లి తెలిపారు. కాగా, రాయపర్తి మండలం జయరాంతండా(కే)కు చెందిన లావుడ్య నరేశ్ బీఆర్ఎస్‌లో చేరగా ఎర్రబెల్లి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, బీఆర్ఎస్ నాయకులు గుడిపూడి గోపాల్‌రావు, పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, సిలువేరు కుమారస్వామి,మధుసూదన్, పసుమర్తి సీతారాములు, మంగళంపల్లి శ్రీనివాస్, తూర్పటి అంజయ్య, బిందు శ్రీనివాస్, ఏ ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, ఎన్నమనేని శ్రీనివాసరావు, మణిరాజు, తూర్పటి రవి శంకర్, ఐలయ్య, సంజయ్, రామచంద్రయ్యశర్మ, యాదగిరిరావు, సుధీర్‌కుమార్, రఘు, పటేల్‌నాయక్, జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు, గారె నర్సయ్య, కర్ర రవీందర్‌రెడ్డి, కుందూరు రామచంద్రారెడ్డి, లేతాకుల రంగారెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, అయిత రాంచందర్, కుందూరు యాదగిరిరెడ్డి, భూక్యా భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.ఖాతాల్లో జమకాని డబ్బులుప్రస్తుత యాసంగిలో ప్రభుత్వం ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల టన్నుల దొడ్డు, 10.32 లక్షల టన్ను ల సన్న ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. ఇందుకోసం రైతులకు రూ.515.82 కోట్లు చెల్లించాల్సి ఉండగా ఇంత వరకు చెల్లింపుల ప్రక్రియ ప్రారంభించలేదన్నారు. వ్యవసాయశాఖ మంత్రి మా త్రం ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామన్న మాటలు ఆచరణలో జరగడం లేదన్నారు. అలాగే రైతులకు చెల్లించాల్సిన రూ.500 కోట్ల పెండింగ్ బోనస్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బోనస్ ఎగవేసేందుకే కొనుగోలు ఆలస్యం

**హనుమకొండ, మే 7:** బోనస్ ఎగవేసేందుకే ధాన్యం కొనుగోలు ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తున్నదని, పండించిన ప్రతి పంటకూ కమీషన్ తీసుకుంటూ దాన్నే ఆదాయ మార్గంగా ఎంచుకుందని అన్నారు.ధాన్యం కొనుగోళ్లలో రూ. 1100 కోట్లు.. నిన్న సీసీఐ పత్తి కొనుగోళ్లలో రూ. 3000 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. నిధులు, ఆర్థిక స్థితి బాగాలేదంటూనే కాంగ్రెస్ నాయకులు కుంభకోణాలు, అవినీతికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు నష్టాల్లో కూరుకుపోయినా పట్టించుకోవడం లేదన్నారు. టార్పాలిన్లు, మాయిశ్చర్ మిషన్ల కోసం రైతులు కొట్టుకుంటున్నారని అన్నారు.సివిల్ సప్లయి ధాన్యం కొనుగోలులో అవినీతి, అక్రమాల విషయంలో హైకోర్టు నోటీసులు జారీ చేసి 14 నెలలు గడుస్తున్నా 14 సార్లు వాయిదాలు కోరిన ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదంటే కుంభకోణం జరిగిందని ఒప్పుకున్నట్లేనా అని ప్రశ్నించారు. ఇటీవల వరంగల్ పర్యటనకు వచ్చిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గాల్లో వచ్చి గాలి మాటలు మాట్లాడారని అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు బ్రహ్మాండంగా జరు గుతుందని ప్రగల్భాలు పలుకుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాయిశ్చర్, వేయింగ్, గ్రేడింగ్ మిషన్, టార్పాలిన్ల వంటి వాటికి టెండర్లు ఇప్పుడు ఎందుకు పిలిచారని ప్రశ్నించారు.ఇందులో నిబంధనలకు విరుద్ధంగా పంజాబ్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు 25 శాతం ఎక్సెస్‌తో సమయం దాటిన తర్వాత సీజ్ చేసిన టెండర్ బాక్స్‌ను తెరిచి దాఖలు చేశారని, దీనిపై ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు చెపుతున్నారని పెద్ది ధ్వజమెత్తారు. ఇందులో పెద్ద మొత్తంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలోని మంత్రుల నుంచి ఎమ్మెల్యేల వరకు కొనుగోళ్ల కుంభకోణానికి పాల్పడుతున్నారని, ఇది గత చరిత్రలో ఎప్పుడూ జరుగలేదన్నారు.అలాగే హైదరాబాద్, వరంగల్ సీసీఐ పత్తి కొనుగోలు విషయంలో రూ. 3వేల కోట్ల కుంభకోణం జరిగినా ప్రభుత్వం స్పందించడం లేదని సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. ఇందులో వరంగల్



జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల ఇన్వాల్‌మెంట్ లేనపుడు వారు ఎందుకు సమీక్షలు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. కుంభకోణాలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఇందులో భాగంగా మొదట హైదరాబాద్‌లోని రీజినల్ మేనేజర్, ఆతర్వాత జనరల్ మేనేజర్ కార్యాలయాల ముట్టడి చేపట్టనున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, నాయకులు నయీముద్దీన్, బండి రజినీకుమార్ పాల్గొన్నారు.

## దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్-నవభూమి:** ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు ఆయన వివరించారు.భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు.

## వాడపల్లి శివాలయంలో హైకోర్టు జిపి, ఎజిపిల ప్రత్యేక పూజలు





**దామరచర్ల నవభూమి, మే 8:-** మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండలంలో ప్రసిద్ధిగాంచిన సంగమ క్షేత్రమైన వాడపల్లి శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి దేవాలయంలో గురువారం హైకోర్టు గవర్నమెంట్ ప్లీడర్ మంగీలాల్ నాయక్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శైలజ, అవినాష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణ - మూసి నదుల సంగమ క్షేత్రంలో వెలిసిన మహిమాన్విత దేవాలయాల గురించి తెలుసుకొని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి తరుణ్ శాస్త్రి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారిని బి. జ్యోతి ఉన్నారు.

## తాగునీటి ఇబ్బందులు రావద్దని సమస్య తెలియగానే స్పందించాలి


### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మే 08 :**,జిల్లాలోని ఏయే గ్రామంలోనూ తాగునీటి సమస్యలు రావద్దని ప్రతీఇంటికి తాగునీటి సరఫర సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మండలాల వారీగా వివిధశాఖల అధికారులుతాగునీటి సరఫరాపైన ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకున్నారని యాక్షన్ ప్లాన్ గురించి గురువారం కలెక్టరెట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్తో కలిసి కలె కలెక్టర్ రివ్యూ చేసారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని ఏఒక్క గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా.సంబంధిత శాఖల అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మండలాల వారీగా ఎలాంటి తాగునీటి వనరులు ఉన్నాయని, అందులో నీటి నిల్వలు ఎంత మేరకు ఉన్నాయో. వేసవి కాలం అంతా అవి సరిపోతాయా?.ఒకవేళ సరిపోక పోతే.. తీసుకోవాలిసిన ప్రత్యామ్నాయ చర్యల గురించి ఇరిగేషన్, పంచాయతీరాజ్ మున్సిపాలిటీ అధికారులతో క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు ఎక్కడైనా మోటార్, పైప్ల రిపేర్లు వస్తే. దృష్టికి తీసుక వచ్చి మరమ్మత్తు పనులను చేపించాలన్నారు .పలానా దగ్గర తాగునీటి సమస్య ఏర్పడింది అని తెలియగానే..వెంటనే సంబంధిత శాఖ అధికారి వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి.. ఆసమస్యను తీర్చి ప్రజలకు తాగు నీటిని అందించాలన్నారు ఈవిషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈసమావేశంలో పంచాయతీ రాజ్ ఇరిగేషన్ మున్సిపల్‌అధికారులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ వెంకటేశ్వరరావు





**మహాముత్తారం మే08 నవభూమి:** మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామానికి చెందిన కంపె ఓదెలు కుమారుడు సందీప్-పల్లవి వివాహ వేడుకలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ వెంకటేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా బొగ్గులపల్లి గ్రామానికి చెందిన పోలం శైలజ- దేవేందర్, ఇబ్రహీంపల్లిలో కోరుకొప్పుల సంతోష్ గౌడ్- శ్యామల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.






# అంగన్వాడీలను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలి:సిఐటియు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు

**వీపనగండ్ల మే 9 నవభూమి :** వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కి మే 20న జరిగే సమ్మె అంశంపై సమ్మె నోటీసును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ,,, శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు. పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది. కోడ్ను అమలు జరుగుతే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. కార్మికుల సమిష్టి బేరాసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది. ఉద్యోగ భద్రత. ఉపాధి కోల్పోతారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని కార్మిక సంఘాలు భావించాయి. వీటితో పాటు ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ ఐసిడిఎస్ ప్రైవేటీకరణ విధానాలు ఈ కాలంలో అనేకం తెచ్చింది. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయకుండా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీలను మోసం చేస్తున్నది. దేశంలోని పరిస్థితి నంతటిని సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు. స్వతంత్ర ఫెడరేషన్లు,అసోసియేషన్లు 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి ఆ పిలుపును తెలంగాణ రాష్ట్రంలోనూ అమలు చేసి సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి. మే 24 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం కూడా పాల్గొంటుందని, పారిశ్రామిక వివాదాల చట్టం 1947 లోని సెక్షన్ 22 సబ్ సెక్షన్ ఒకటిని అనుసరించి సమ్మె నోటీసులను వీపనగండ్ల తహశిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగ యూనియన్ నాయకులు సుగుణబాయి, కమల, ఎల్లమ్మ, లక్ష్మి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు ఆర్యన్, రమేష్, సూర్యవంశం రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజులుగా నిలిచిన ఉపాధి హామీ పనులు

### అధికారులు పెన్ డౌన్‌లో ఉంటే కూలీలకు ఉపాధి కల్పించరా..?

### బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జక్కు.శ్రావణ్ కుమార్ ఆవేదన



**కాటారం,మే 8 నవభూమి ప్రతినిది** .:వివరాల్లోకి వెళితే కాటారం గ్రామ పంచాయతీలో మాత్రమే గత నాలుగు రోజుల నుండి ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కల్పించడం లేదని కారణం ఏంటని సంబంధిత స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్, మండల అదికారులను అడగగా,ఫీల్డ్ అసిస్టెంట్లు పెన్ డౌన్ లోడ్ ఉన్నారని చెప్పారని,ఏపిఓ ను వివరాలు అడగగా,మేమేం చేయాలి మా పై అధికారులను అడగండి అంటూ పొంతన లేని సమాధానం ఇస్తున్నారని అన్నారు.ఈ పొంతన లేని సమాధానాలు ఈ కాటారం గ్రామపంచాయతీ వరకే పరిమితం అవుతున్నాయని బిఆర్ఎస్ నాయకుడు జక్కు.శ్రావణ్ కుమార్ వాపోయాడు. జూన్ నెలలో వర్షాలు పడితే కూలీలు యధావిధిగా వ్యవసాయ పనులలో నిమగ్నమై వ్యవసాయ కూలీలుగా వెళ్తారని,ఉపాధి హామీ పనులు నడిచేది ఏప్రిల్,మే మాసాలలోనే నని,ఈ వారం సోమవారం నుండి అనగా ఐదవ తారీకు నుండి ప్రజలకు కూలి పనినీ కల్పించ లేక పోయిన మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రక్క ప్రక్కనే గల గ్రామపంచాయతీ కొత్తపల్లిలో ప్రతీ రోజు ఎలా ఉపాధి హామీ పనులు కొన సాగు తున్నాయణి,కేవలం కాటారం గ్రామ పంచాయతీ లో మాత్రమే ప్రజలకు,దినసరి కూలీలకు,ఉపాధి హామీ పనులు ఎందుకు కల్పించలేక పోయారో జిల్లా కలెక్టర్ విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి శుక్రవారం నుంచి కాటారం గ్రామ పంచాయతీ లోని ఉపాధి హామీ కూలీలకు అందరికీ వెంటనే పనులు కల్పించాలని ఆదేశాలు ఇవ్వాలని మండల బిఆర్ఎస్ నాయకుడు జక్కు.శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశాడు.


# ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం ఎప్పుడు..?

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లింగమల్ల సడవలి రావు



**మహాముత్తారం మే07 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎప్పుడు ప్రారంభిస్తారని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లింగమల్ల సడవలి రావు అన్నారు. రాష్ట్రంలో వివిధ జిల్లాలలో మండలాలలో ఇప్పటికే ఇందిరమ్మండ్ల కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని మహాముత్తారంలో మాత్రం గోప్యంగా ఉంచుతున్నారన్నారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిజమైన పేదలను గుర్తించి అర్హులైన వారికే ఇవ్వాలని ఆయన అన్నారు. అర్హులు కాని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకూడదన్నారు. ప్రభుత్వం నియమించిన ఇందిరమ్మ కమిటీలు నిజమైన అర్హులను గుర్తించాలని ఇంటింటి సర్వే చేసి ఇవ్వాలన్నారు. కొన్ని ఏళ్లుగా పూరి గుడిసెలో మగ్గుతున్న అనేక కుటుంబాలు ఉన్నాయన్నారు. ఎలాంటి ప్రభుత్వ పథకానికి నోచుకొని వేలమంది ప్రజలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. మారుమూల ప్రాంతమైన మహాముత్తారం మండలంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ఇప్పటికైనా ప్రారంభించాలని ఆయన కోరారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా : బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**కల్వకుర్తి,మే 8, నవభూమిన్యూస్-** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రానికిచెందిన నేరళ్లపల్లి రాములు10 రోజుల క్రితం ప్రమాదంలో మృతి చెందారు.బిజెపి పార్టీ మండల నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి (%వీజీ=%)మృతుడి కుటుంబానికి సంతాపం తెలిపి బిజెపి పార్టీ నాయకుల ద్వారా 5000/- రూపాయలుకుటుంబ సభ్యులకు అందజయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్ బండి మల్లేష్ కొమ్ము శ్రీను ఆంజనేయులు వార్డు సభ్యులు ఆంజనేయులు లక్ష్మయ్య కుమార్ మహేష్ సుధాకర్ శేఖర్ నరేష్ రమేష్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**పాలకుర్తి నవభూమి మే 08 :**హైదరాబాద్: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా హైదరాబాద్ లోని మంత్రి చాంబర్ లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ కి పుష్పగుచ్ఛ%శీ% అందజేసీ నిండు నూరేళ్లు ఎప్పటికి ఇలాగే ఆరోగ్యంతో ఉండాలని,మరెన్నో ఉన్నత పదవులు అనుభవించాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు.



# చేతులు ఎత్తేసిన సివిల్ సప్లయ్ అధికారులు

**నల్లగొండ ప్రతినిధి, మే7 (నవభూమి):** ఈ నెల ఒకటి.. నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం. ఇక్కడ అవసరమైన లారీలు లేక ధాన్యం తరలింపు ఆలస్యం చేస్తున్నారని కలెక్టర్ ఇలా త్రిపాఠికి తనిఖీ సమయంలోలో రైతులు పిర్యా దు చేశారు. ఎక్కువ లారీలు పెట్టాలని ఆదేశించినా నిర్లక్ష్యంగా ఉన్న లారీ కాంట్రాక్టర్‌పై కలెక్టర్ సీరియస్ అయ్యారు. అతడిపై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఆ తర్వాత కూడా కొనుగోళ్ల తీరులో పెద్దగా మార్పు లేదు.ఈ నెల 3.. కనగల్ మండలం లచ్చిపురం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం.. ఇక్కడ లారీలు లేక ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నట్లు కలెక్టర్‌కు రైతులు ఫిర్యాదు చేశారు. వెంటనే అవసరమైన లారీలు రప్పించి ధాన్యం తరలించాలని, జాప్యం లేకుండా కొనుగోళ్లు జరుపాలని కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ఈ నెల 5.. చండూరు మండలం పుల్లెంల ఐకేపీ కొనుగోలు కేంద్రం.. ఇక్కడ లారీలు రాక ధాన్యం కొనుగోళ్లల్లో తీవ్ర ఆలస్యం అవుతుందన్న పిర్యాదుతో కలెక్టర్ తనిఖీ చేశారు. వాస్తమేనని తేలడంతో తక్షణమే అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లేనిపక్షంలో కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ నెల 6.. గుర్రంపోడు మండలం కొప్పోలు, గుర్రంపోడు కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ పర్యటించారు. ఇక్కడా లారీల సమస్యతోనే కలెక్టర్ తనిఖీలు చేయాల్సి వచ్చింది. ధాన్యం తరలింపునకు లారీలు లేవని గుర్తించి తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లారీ కాంట్రాక్టర్‌తోపాటు స్థానిక లారీలను కూడా ఏర్పాటు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ట్రాన్స్‌పోర్ట్ సమస్య రావద్దని హెచ్చరించారు.ఈ నెల 7.. నార్కట్‌పల్లి మండలం షాపల్లి శివారులోని ఐకేపీ కేంద్రంలో కలెక్టర్ తనిఖీ చేశారు. లారీలు రాకనే ధాన్యం తరలించలేదని, మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసిపోయిందన్న ఫిర్యాదుతో కలెక్టర్ ఇక్కడ పర్యటించారు. లారీలపై ఆరా తీస్తే ఈ నెల రెండు, 5వ తేదీన మాత్రమే లారీ వచ్చినట్లు తేలింది. లారీల సంఖ్య పెంచితేనే త్వరగా ధాన్యం కాంటా అవుతుందని రైతులు కలెక్టర్‌ను వేడుకున్నారు. ఇదే రోజున శాలిగౌరారం మండలం రామగిరి ఐకేపీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఇక్కడా రెండు రోజుల నుంచి లారీలు రాకనే కొనుగోళ్లు జరగడం లేదని రైతులు ఫిర్యాదు చేశారు.ఇలా నల్లగొండ జిల్లా పరిధిలో ఏ కొనుగోలు కేంద్రంలో చూసినా కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం కొట్టిచ్చినట్లు కనిపిస్తున్నది. కొనుగోళ్లల్లో తీవ్ర జాప్యంతో రైతులు రోడ్లు ఎక్కుతుండడంతో ఏకంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్వయంగా కొనుగోలు కేంద్రాల్లో పర్యటించక తప్పడం లేదు. కలెక్టర్ వస్తే తప్ప ధాన్యం కొనుగోళ్లలో కదలిక ఉండడం లేదు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఆటంకాలను గుర్తించి వాటిని అధిగమించడంలో ఇతర అధికారులు చేతులెత్తేశారు. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో కలెక్టర్ త్రిపాఠి.. అదనపు కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి తనిఖీలు చేస్తే తప్ప పరిస్థితిలో పెద్దగా మార్పు ఉండడం లేదు. కాంటా వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు కలెక్టర్ పరిశీలనలో ప్రతి చోటా వెల్లడైంది. ధాన్యం తరలింపు కాంట్రాక్ట్ దక్కించుకున్న లారీల కాంట్రాక్టర్లు తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నట్లు స్పష్టమైంది. సదరు కాంట్రాక్టర్‌పై ప్రారంభం నుంచి జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోపాటు ఆయన తన రాజకీయ పలుకుబడితో అధికారుల ఆదేశాలను భేఖాతరు చేస్తూ నిర్లక్ష్యం చేస్తుండడంతో రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం తరలింపునకు నిత్యం కనీసం 300 లారీలు పెట్టాల్సి ఉండగా, కేవలం



150కి దాటడం లేదని సమాచారం. లారీల కాంట్రాక్టర్‌ను కలెక్టర్ స్వయంగా హెచ్చరిస్తున్నా స్పందన ఉన్న దాఖలాలు లేవు.మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవడం లేదని, అందుకే లారీలను సమకూర్చలేక పోతున్నామని కాంట్రాక్టర్ ఎదురు చెప్తున్నట్లు సమాచారం. ఇదే విషయంలో మిల్లర్లు సైతం తాలు, తేమ పేరుతో క్వింటాకు రెండు కిలోల వరకు తరుగుకు అంగీకరిస్తేనే ధాన్యం దిగుమతి చేసుకుంటామని కొర్రీలు పెడుతుండడంతో ఒక్కో లారీ రెండు, మూడు రోజులు మిల్లుల వద్దే ఆగిపోతున్నది. మిల్లర్లతో సంప్రదింపులు జరిపి వెంట వెంటనే సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఇలా ప్రతి దశలోనూ ఆటంకాలతో రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసుకుని రైతులు ఎదురుచూస్తున్నారు. కొన్నిచోట్ల నెల రోజులకు పైగా రైతులు ధాన్యం తెచ్చి వేచిచూస్తున్నారు. ఈ మధ్యలోనే పలుమార్లు అకాల వర్షాలతో ధాన్యం తడిసి ముద్దయితే తిరిగి ఆరబెట్టలేక రైతులు బేజారవుతున్నారు. ఎప్పటికి కొనుగోళ్లు పూర్తవుతాయనేది సమాధానం లేని ప్రశ్నగా మారింది. మరోవైపు గోనె సంచుల కొరత కూడా తీవ్రంగా వేధిస్తున్నది. అవసరమైన గన్నీ బ్యాగులను తెప్పించి సకాలంలో కేంద్రాలకు సరఫరా చేయడంలో సివిల్ సప్లయ్ కార్పొరేషన్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోని తిప్పర్తి మండలం బండ్లోరిగూడెం కొనుగోలు కేంద్రంలో గోనె సంచులు లేక కొనుగోళ్లు ఆపేశారు. సివిల్ సప్లయ్ మేనేజన్‌ను గోనె సంచుల కోసం ఒకటికి పదిసార్లు బతిమాలికోవాల్సి వచ్చింది. త్రిపురారం, కట్టంగూర్, కనగల్, హాలియా, వేములపల్లి, పెద్దవూర, మునుగోడు, నార్కట్‌పల్లి మండలాల్లోనూ గోనె సంచులు లేక ధాన్యం కాంటాలు నిలిచిపోయాయి. జిల్లాకు సుమారు తక్షణమే 50వేల గన్నీ బ్యాగులు అవసరం ఉన్నట్లు తెలిసింది. వీటిని తెప్పించడంలో అధికారుల విఫలం అవుతున్నారని రైతులు వాపోతున్నారు.నల్లగొండ జిల్లాలో ధాన్యం రైతులు 40 రోజులకు పైగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందరికీ అన్నం పెట్టే రైతుల జీవితాలతో ముడిపడి ఉన్న ధాన్యం కొనుగోళ్లపై ఆది నుంచి ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి పట్టింపు లేదు. భూ భారతి, ఇతర పథకాలే తమ ప్రాథమ్యాలు అన్నట్లుగా ధాన్యం కొనుగోళ్లను ద్వితీయ ప్రాధాన్యతగానే గుర్తించినట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. వాస్తవంగా ధాన్యం కొనుగోళ్లపై ఆరంభం నుంచే జిల్లా మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, పౌర సరఫరాల విభాగం అధికారులు సీరియస్‌గా మానిటరింగ్ చేయాలి. కానీ.. కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులకు భూ భారతి అవగాహన సదస్సులతో సరిపోతుండగా, కీలక సమయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు సెలవుపై వెళ్లడంతో కొనుగోళ్లపై పర్యవేక్షణ లేకుండా పోయింది. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డీఎం, పౌర సరఫరాల అధికారి సైతం కొత్తవాళ్లు అవడంతో ధాన్యం కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం పడింది. దాంతో కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురుచూడాల్సి వస్తున్నది.

# మరమ్మతులు మరింత ఆలస్యం


**గద్వాల-నవభూమి :** ర్యాలంపాడ్ రిజర్వాయర్ మరమ్మతు పనులు మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తున్నది. జూరాల ప్రాజెక్టు నుం చి నీటిని తోడి పంటలకు సాగునీరు అందించేందుకు చేపట్టిన నెట్టెంపాడ్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ర్యాలంపాడ్ రిజర్వాయర్ చేపట్టారు. రిజర్వాయర్‌కు ఏర్పడ్డ లీకేజీల కారణంగా పూర్తిస్థాయిలో నీటిని నింపుకోలేని పరిస్థితి నెలకొన్నది. జూరాలకు వరదలు వచ్చిన సమయంలో పంపింగ్ ద్వారా రిజర్వాయర్‌ను నింపుతారు. ప్రస్తుతం మరమ్మతులు మరింత ఆలస్యం అవుతుండడంతో ఈ ఏడాది వానకాలంలో కూడా నీటిని పూర్తి స్థాయిలో నింపుకోలేని పరిస్థితి నెలకొన్నది.ఏప్రిల్ 10వ తేదీన ధరూర్, గట్టు మండలంలోని ర్యాలంపాడ్, ముచ్చోనిపల్లి రిజర్వాయర్లను పూణేకు చెందిన సెంటర్ వాటర్ పవర్ రీసెర్చ్ బృందం రిజర్వాయర్ లీకేజీలు ఎలా అవుతున్నాయి, ఎలా అరికట్టవచ్చనే అం శంపై సంజయ్‌బూరెల్, సునీల్‌పిట్కళ్లె, నర్సయ్య, డాక్టర్ మందిర, డాక్టర్ తనుశ్రీ తదితరుల బృందం ర్యాలంపాడ్, ముచ్చోనిపల్లి రిజర్వాయర్లను పరిశీలించింది. నివేదిక రూ పొందించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వకపోగా, ప్రస్తుతం మరోసారి పరిశీలించాలని చెప్పడంతో మరమ్మతులు ఆలస్యమయ్యే అవకాశం ఏర్పడింది. ర్యాలంపాడ్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమ ట్టం 4టీఎంసీలు కాగా, ప్రస్తుతం లీకేజీల కారణంగా రెండు టీఎంసీల నీటిని కూడా నిల్వ చేసుకోలేని పరిస్థితి నెలకొన్నది.ర్యాలంపాడ్ రిజర్వాయర్ నుంచి లీకేజీలు..ర్యాలంపాడ్ రిజర్వాయర్ కరకట్టనుంచే నీళ్లు లీకేజీ అవుతున్నాయని 2019లో అధికారులు గుర్తించారు. అయినప్పటికీ మరమ్మతుల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సీపేజీ పెరిగి కరకట్ట ఉనికికే ప్రమాదం ఏర్పడింది. నీటి లీకేజీల తీవ్రత పెరగడంతో 2021 లో రిటైర్ట్ ఇంజినీర్ల బృందం రిజర్వాయర్‌ను పరిశీలించింది. రిజర్వాయర్‌ను పూర్తి స్థాయిలో నింపితే కట్టకు ప్రమాదమని సామర్థ్యాన్ని 4టీఎంసీల నుంచి 2టీఎంసీలకు తగ్గించారు. అప్పటి నుంచి 2టీఎంసీల నీటినే నింపుతున్నారు.కేటీదొడ్డి మండలానికి ఈ నీరే ప్రధానం కావడంతో ఆ మండలం చివరి ఆయకట్టుకు నీరు అందకపోవడంతో ఈ ఏడాది సాగుచేసిన పంటలు పూర్తి స్థాయిలో ఎండిపోయి రైతులు నష్టపోయారు. దీంతో మరమ్మతులు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ర్యాలంపాడ్ రిజర్వాయర్ మరమ్మతులపై మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లికృష్ణారావుతోపాటు ఇరిగేషన్



నిపుణుల బృందం పరిశీలించింది. వీరి పరిశీలన అనంతరం ఇరిగేషన్ సీఈతో పాటు లీకేజీలపై నిపుణల బృందం పరిశీలించాలని కేంద్రానికి లేఖ రాశారు.మరోసారి రిజర్వాయర్ పరిశీలన..ఏప్రిల్ 10వ తేదీన ఐదుగురు సభ్యులతో కూడిన సెంటర్ వాటర్ పవర్ రీసెర్చ్ కమిటీ వారు రిజర్వాయర్‌ను సందర్శించి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సాయిల్ కండిషన్, నైసర్గిక పరిస్థితులు, రాక్ మెకానిక్స్, సాయిల్ స్టెబిలిటీ, ఎమర్జెన్సీయాక్షన్‌ప్లాన్ తదితర 5అంశాలపై విచారణ చేశారు. దీనిపై విచారణ చేయాల్సి ఉందని బృందం స్పష్టం చేసింది. దీంతోపాటు సీపేజీని ఎలా అరికట్టవచ్చనే అంశాన్ని పరిశీలించారు. రిజర్వాయర్‌ను పరిశీలించిన పుణె బృందం కట్ట ఎత్తు పెంచడంతోపాటు వెడల్పు చేయాలని సూచించారు. రివిట్‌మెంట్ పైభాగంలో కొత్త టెక్నాలజీ ఉపయోగించి గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ఇందుకు రూ.144 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. బడ్జెట్‌లో రిజర్వాయర్ మరమ్మతులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.అయితే గతంలో పరిశీలించిన కమిటీ వివరాల నివేదిక ప్రభుత్వానికి ఇవ్వకపోగా, మరింత లోతుగా పరిశీలించాలని, పూర్తి నివేదిక ఇవ్వాలంటే కనీసం 15రోజులపాటు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని నిర్ణయించారు. ఇందుకు రూ.1.80లక్షలు ఖర్చవుతుందని ప్రభుత్వంతోపాటు ఇరిగేషన్ అధికారులకు ఎస్టీమేషన్ చెప్పడంతో పుణె కమిటీ ప్రతిపాదనపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోక పోవడంతో రిజర్వాయర్ కట్ట మరమ్మత్తుల పనులు మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. రిజర్వాయర్ లీకేజీల మరమ్మతుకు పుణె కమిటీతో పరిష్కారం దొరుకుతుందని భావించిన రైతులకు నిరాశే ఎదురైంది. వారు మరింత లోతుగా స్టడీ చేయాలని చెప్పడంతో మరమ్మతులు మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తున్నది.

# నత్తనడకన పుష్కర పనులపై కమిషనర్ సీరియస్

**మహదేవపూర్ (కాళేశ్వరం), మే 7 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతీ పుష్కరాల పనులు నత్తనడకన సాగుతుండడంపై దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు సీరియస్ అయ్యారు. సకాలంలో పనులు పూర్తిచేయకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆయన పుష్కరాల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వీఐపీ, గోదావరి ఘాట్‌లు, టెంట్ సిటీ, హారతి, పుషర స్నానాల ప్రాంతం, 100 గదుల సత్రం, హెలిప్యాడ్ తదితరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల విషయంలో రేపు అన్న పదమే వాడొద్దన్నారు. గతంలో జరిగిన గోదావరి, కృష్ణా పుషరాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిం చాలన్నారు.మొదటి సారి జాయ్ రైడ్, టెంట్ సిటీ ఏర్పాటు



చేస్తున్నారని కలెక్టర్‌ను అభినందించారు. ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదని, చాలా పెండింగ్‌లో ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు. రానున్న వారం రోజుల్లో మూడు షిఫ్టుల్లో పనులు జరగాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ పనులు నత్తనడకన సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వీఐపీ ఘాట్ నుంచి గోదావరి ఘాట్ వరకు తాత్కాలిక రోడ్డు కోసం భూములు లీజుకిచ్చిన రైతులను అభినందించారు. పారిశుధ్యం అధ్వానంగా ఉందని, జడ్పీ సీఈవో పర్యవేక్షించాలని ఆదేశించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాము ఎస్సై మాధవరెడ్డి

### వాహనాలకు అన్ని పత్రాలు సక్రమంగా ఉండాలి లేని చర్యలు చేపడతాం



**కల్వకుర్తి,మే 8,నవభూమిన్యూస్ :-** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో జరిగిన విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా పలువురికి జైలు శిక్షతోపాటు జరిమానా విజయం విధించడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే బుధవారం జె ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ కావ్య స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 18 కేసులలో శిక్ష వేయడం జరిగింది.అందులో (4) నలుగురుకి జైలు,ఒక్కొక్కరికి 3 రోజులు జైలు శిక్ష,మరియు %=౦%. 100/- ఫైన్ వేయడం జరిగిందని ఎస్ఐ మాధవరెడ్డికి తెలిపారు.మరియు 14 వాహనాలకు సరైన పత్రాలు లేని,నెంబర్ ప్లేట్లు లేని వాహనాలకు ఫైన్ విధించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులు:1) ముద్రాచ రమేష్,గ్రామం తర్ణికల్ తాండ,2) నార్లకంటి హరీష్ సాగర్. గ్రామం అన్నారం.3) పానుగంటి అనిల్ గాంధీ నగర్. కల్వకుర్తి టౌన్.4) నీరటి రమేష్ ఎల్లికలు గ్రామానికి చెందిన వారని కోర్టులో హాజరు పరచగా వీరిలో కొంతమందికి జైలు శిక్షతోపాటు జరిమానా కల్వకుర్తి జే ఎఫ్ సీఎం మినిస్ట్రీస్ కావ్య విధించారని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని దానితోపాటు వారు నడిపే వాహనాలకు సరైన పత్రాలు ఫిట్నెస్ ఉండాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు..

# పాకిస్థాన్ ఉగ్రవాదులపై భారత్ సైనికుల ఆపరేషన్ సింధూర్ హర్షణీయం

### జిల్లా న్యాయవాది రాగళ్ళ.శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి మే 08 :**పాకిస్థాన్ ఉగ్రవాదులపై భారత్ సైనికుల ఆపరేషన్ సింధూర్ హర్శనీయమని జిల్లా న్యాయవాది రాగళ్ల.శ్రీహరి కొనియాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపరేషన్ కగార్ పేరుతో ఈదేశ పౌరులైన మావోయిస్టులను చంపడం ఆక్షేపనీయ మన్నారు.ఒకవైపు ఆయుధాలను వీడుతా%శీ% అని గన్ డౌన్ చేస్తామని శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వంతో సిద్దమని మావోయిస్టులు ప్రకటించినారని తెలిపారు.అయినప్పటికి లొంగిపోతారా? లేదా? చస్తారా అన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం వైఖరి ఉండడం ఈదేశ పౌరిడిగా మాత్రం వ్యతిరేకిస్తున్నానన్నారు. సకలజనం కేంద్రప్రభుత్వ వైఖరిపై ఆలోచించాల్సిందేనని.కర్రేగుట్టల్లోకి చొరబడి 19 మంది మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరుతో చంపడం హేయమైన చర్యన్నారు.అలాగే ముగ్గురు దేశజవాన్లు (సైనికులు) చనిపోవడం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటేనని కేంద్ర ప్రభుత్వం ఇకనైనా ఆలోచించి శాంతి చర్చలకు సిద్దపడాలనే... ఆదిశగా అడుగులు వేయాలని కోరుకుంటు న్నామని న్యాయవాది రాగల్ల శ్రీహరి అన్నారు.

# ఏడునూతుల గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా సదస్సు:



**పాలకుర్తి నవభూమి మే 08 :**జనగామ జిల్లా కోడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రదేశంలో ఆర్.బి.ఐ సహకారం తో విడ్స్ నిర్వహణలో నాగారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో..ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాంకులు కల్పిస్తున్న సౌకర్యాలు, సైబర్ నేరాలు, సామాజిక భద్రత పథకాల పై అవగాహనా కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో నాగారం సి.ఎఫ్. ఎల్ కౌన్సిలర్లు బి.రామకృష్ణ , ఎన్. నరేష్, ఎండీ అఫ్రిన్,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న, మేట్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టిన తెలుగుదేశం పార్టీ

**అన్నపురెడ్డిపల్లి మే 8 నవభూమి:**అశ్వారావుపేట నియోజకవర్గంలో టిడిపి పార్టీ నూతన గ్రామ కమిటీలను నియామకం చేస్తున్నట్లు నియోజకవర్గ ఇంచార్జ్ కట్రం స్వామి దొర ప్రకటనలో తెలిపారు. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి కొత్త గ్రామ కమిటీలను నియమించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ మండల పార్టీ అధ్యక్షులు పానుగంటి రామారావు ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నూతన కమిటీలు పార్టీ ఏర్పాటు చేసి బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అన్నపురెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులుగా పఠాన్ నాగులు మీరా, ఉపాధ్యక్షులుగా లకావత్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చింతల పాపారావు, ప్రచార కార్యదర్శిగా పలగాని చెన్నారావు, ట్రెజరర్ గా బుద్ధి పువ్వు అంజి, కార్యవర్గ సభ్యులుగామల్లెల స్వామి, బొప్పి పాపారావు, బడుగు లక్ష్మయ్య, రంజాన్ బాలస్వామి, జవ్వాజి భద్రం, బత్తుల వెంకటరావు, షేక్ లాలా మధు ఎన్నుకోవడం జరిగింది.

